క్లుప్తంగా

సీఎంను కలిసిన ఎమ్మెల్యే



సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంతో సీఎం రేవతంత్‌రెడ్డిని బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నియోజక వర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారు.

వాస్తవాలకు దూరంగా రాష్ట్ర బడ్జెట్ : నాగం

నల్లగొండ టూటౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవాలకు దూరంగా ఉందని, ప్రజలకు ఉపయోగంలేని బడ్జెట్ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా ప్రజలను ప్రభుత్వం మోసం చేసిందన్నారు.

ముగిసిన ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు

నల్లగొండ : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ముగిశాయి. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరిగిన కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 14,605 మంది హాజరుకావాల్సి ఉండగా 13,923 మంది హాజరయ్యారు. 682 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

పోస్టల్ శాఖ ద్వారా భద్రాచలం తలంబ్రాలు

రామగిరి(నల్లగొండ): శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరిగే శ్రీసీతారాముల కల్యాణ తలంబ్రాలు పోస్టు ద్వారా ప్రజల ఇంటికే అందించే అవకాశాన్ని పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో కల్పిస్తున్నామని నల్లగొండ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.రఘునాథ స్వామి తెలిపారు. అంతరాలయ అర్చన కల్యాణ తలంబ్రాలకు రూ. 450, ముత్యాల తలంబ్రాలకు రూ.150 సమీప పోస్టాఫీసులో చెల్లించి ఇంటి వద్దకే తలంబ్రాలు తెప్పించుకోవచ్చని అన్నారు. వివరాలకు ఏప్రిల్ 1 వరకు అన్ని పోస్టాఫీసుల్లో, ఉత్తరాలు బట్వాడా చేసే పోస్ట్ మ్యాన్‌ను సంప్రదించాలన్నారు.

ఆలయ వార్షికోత్సవం

తిప్పర్తి : మండలంలోని సిలార్‌మియాగూడెం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు మాజీ సర్పంచ్ యర్రమాద కవిత, ఆలయ చైర్మన్ యర్రమాద నరేందర్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుమారు రెండువేల మందికి అన్నదానం చేశారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు దేవిరెడ్డి లింగారెడ్డి, లొడంగి వెంకన్న ఉపేందర్ రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా

నల్లగొండ టౌన్ : ఆశ వర్కర్లకు రూ.18,000 వేతనం నిర్ణయించాలని కోరుతూ బుధవారం ఆశ వర్కర్లు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న పీహెచ్‌సీల ఎదుట ధర్నాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డి.మహేశ్వరి, వెంకటమ్మ, లక్ష్మీనారాయణ, సలీం, సైదులు, సత్యనారాయణ, దయానంద్, రవీందర్, రమావత్ కవిత, కె.శైలు, విమల పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

నకిరేకల్ : వేసవిలో అగ్నిప్రమాదాల నివారణపై బుధవారం నకిరేకల్ ఏరియా ఆస్పత్రిలో అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను డెమో ద్వారా చూపించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శోభారాణి, డాక్టర్లు ఇందిర, స్వాతి, వెంకటరమణ, రాజ్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఉమా, సిబ్బంది కాంపాటి శ్యాం, శ్రీధర్ పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

శాలిగౌరారం: మండల కేంద్రం పరిధిలోని మార్కెట్‌కాలనీ(పావురాలగూడెం) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డప్పు సోమనర్సయ్య, ఉపాధ్యాయుడు భగత్, పూర్వ ఉపాధ్యాయుడు విజయ్‌కుమార్, విశ్రాంత ఉపాధ్యాయుడు జగదీష్‌బాబు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే

- ప్రధాన రహదారులపై నిఘా పెట్టిన పోలీసులు
- నిత్యం వాహనాల తనిఖీలు
- మూడుసార్లు పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు

కనగల్ : మద్యం తాగి వాహనాలు నడిపినవారిపై పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తోంది. నిత్యం వాహనాలను తనిఖీ చేయడంతోపాటు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేపట్టి కేసులు నమోదు చేస్తున్నారు. గతంలో మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానాతో సరిపెట్టేవారు. కానీ ప్రస్తుతం కేసులు నమోదైతే మందుబాబులను జైలుకు తరలిస్తున్నారు. దీంతో మద్యంప్రియులు హడలెత్తిపోతున్నారు. కనగల్ మండల పరిధిలోని 565 సాగర్ హైవే, దేవరకొండ రోడ్డు స్టేట్ హైవే, చండూరుకు వెళ్లే ప్రధాన రహదారుల్లో కనగల్ పోలీసులు ఎక్కువగా నిఘా పెట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

ఏడాది కాలంలో 500 కేసులు..

గడిచిన ఏడాది కాలంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 500 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టినట్లు కనగల్ పోలీసులు తెలిపారు. వీరికి రూ.500 నుంచి రూ.3000 వరకు కోర్టు జరిమానా విధించింది. మొదటిసారి మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడితే జరిమానా విధించి వదిలేస్తారు. ఆ జరిమానా కోర్టులో చెల్లించి



కనగల్ మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్న ఎస్‌ఐ విష్ణుమూర్తి (ఫైల్)

తమ వాహనాన్ని తెచ్చుకోవచ్చు. ఇక వరుసగా ఇలానే మూడుసార్లు పట్టుబడితే వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దవుతుంది. ఒకసారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తే మళ్లీ తీసుకోవడం కష్టం. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో మోతాదుకు మించి పరీక్షలో తేలితే జైలు శిక్ష కూడా విధిస్తున్నారు. కేసు తీవ్రత ఆధారంగా రెండు నుంచి వారం రోజుల పాటు జైలు శిక్ష విధిస్తారు.

మద్య సేవించి రోడ్లపైకి..

మద్యం తాగి వాహనాలు నడపడం తప్పు అని తెలిసినా చాలామంది తాగి వాహనాలు నడుపుతున్నారు. విందులు, వినోదాల్లో మద్యం సేవించిన తర్వాత వాహనాలను నడుతున్నారు. దీంతో పోలీసులు ఇలాంటి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మధ్యాహ్నం నుంచి రాత్రి సమయాల్లో పోలీసులు వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. బ్రీత్ ఎనలైజర్‌లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి 100మి.లీ రక్తంలో బీఏసీ శాతం 30కి మించకూడదు. కానీ బ్రీత్ ఎనలైజర్ టెస్ట్‌లో మందు బాబులు సెంచరీ కొడుతున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పోలీసులు అవగాహన కార్యక్రమాలు, కళాజాతా నిర్వహిస్తున్నా చాలామంది వాహనదారులు పట్టించుకోవడం లేదు. మద్యం సేవించి వాహనాలు నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదాలకు కారణం కావొద్దని పోలీసులు సూచిస్తున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం



ప్రమాదాల నియంత్రణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేస్తున్నాం. పట్టుబడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా దర్వేశిపురం ఆలయం వద్ద ఫంక్షన్ హాల్‌లలో జరిగే వేడుకల్లో పాల్గొనే వారు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారకులు కావొద్దు.

–పి విష్ణుమూర్తి ఎస్‌ఐ కనగల్

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం



నల్లగొండ : సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నల్లగొండ: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణకు శాసనసభ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ నల్లగొండ పట్టణంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను అమలు చేస్తోందన్నారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, వంగూరి లక్ష్మయ్య, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి, గండి చెరువు వెంకన్న గౌడ్, కూసుకుంట్ల రాజిరెడ్డి, దుబ్బ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

కనగల్: ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా బుధవారం కనగల్‌లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందుల రాజా ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మారయ్య, నరసింహ,వెంకన్న, నరేందర్, నాగార్జున, నరేష్, కోటేష్, సైదులు పాల్గొన్నారు.

పట్టణాల్లో ఉపాధి హామీ అమలు చేయాలి

నకిరేకల్ : పట్టణాల్లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటెపాక వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. నకిరేకల్ పట్టణంలోని 3,4వ వార్డుల్లో సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఇంటింటా ప్రజా సమస్యల సర్వేలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు బహురోజు ఇందిర, నాయకులు చెన్నబోయిన నాగమణి, సాకుంట్ల నర్సింహ, వంటెపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్, బుచ్చిరాములు, పన్నాల శశికళ, మహేశ్వరి, నాగమణి, నందిని, ప్రియాంక పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాశం శ్రీనివాస్‌రెడ్డి, సత్తయ్య, సత్యనారాయణ, ప్రసాద్, సైదులు, భరత్, మల్లేశం, ప్రధానోపాధ్యాయుడు రాములు తదితరులున్నారు.

చిట్యాల మండలంలో..

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి, చిట్యాల జెడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్రాంపల్లిలో పదో తరగతి విద్యార్థులకు గుండ్రాంపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, స్కేల్లు అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి, ఆరేడ్ల వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసులు, ఎం.అండాలు, పి.వెంకట్‌రావు, అఫ్జల్ షరీఫ్, వి.పద్మ, రాం రెడ్డి పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు బుధవారం బీఆర్‌ఎస్ నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, స్కేళ్లు ఇతర సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ, పాఠశాల హెచ్‌ఎం అంబటి అంజయ్య, ఉపాధ్యాయులు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.



కట్టంగూర్ : పరీక్ష సామగ్రి అందిస్తున్న ప్రసన్నరాజ్

మర్రిగూడలో..

మర్రిగూడ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దామెరభీమనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త మోర శివప్రసాద్ సహకారంతో పరీక్ష సామగ్రిని ఉపాధ్యాయుడు మాస బాలరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు నీలిమ, కృష్ణారెడ్డి, వేదవతి, హైమా, మృనాలి, భాగ్యలక్ష్మీ, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



నకిరేకల్ : జెడ్పీ హైస్కూల్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు



నకిరేకల్ : తాటికల్ జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయులతో విద్యార్థులు

నకిరేకల్ : పట్టణంలోని జెడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు బుధవారం కోలాహలంగా సాగాయి. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కోదాటి రాములు, ఉపాధ్యాయులు యాట మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, లీలా తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తాటికల్ పాఠశాలలో వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజ్ఞాపురం వెంకన్న, తిరుమలయ్య, జానయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

కేతేపల్లి: కొత్తపేట, ఇనుపాముల, భీమారం, జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు దాతలు సమకూర్చిన పరీక్ష మెటీరియల్ అందజేశారు. హెచ్‌ఎంలు, వి.రాధాకృష్ణమాచార్యులు, వెంకటేశ్వర్లు, కె.భిక్షమయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలతో అలరించారు. హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు బాలరాజు, రేణుక, హైమావతి, కృష్ణయ్య, రమణ, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు



మునుగోడు : స్వీట్లు పంచుతున్న నాయకులు

మునుగోడు: ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం మునుగోడులో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పందుల మల్లేష్, సంపత్ కుమార్, లింగస్వామి, రాజేష్, దుబ్బ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

చిట్యాల: అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ చిట్యాలలో బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి శంకర్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎరసాని గోపాల్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు నోముల పురుషోత్తం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంతో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ చిత్రపటానికి మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునిల్, అంబేద్కర్, శ్రీను, సైదులు, సోమయ్య, శ్రీకాంత్, వెంకన్న, ప్రతాప్, యాదగిరి, సతీష్, రఘు, తిరుమలేష్, లక్ష్మణ్, గణేశ్, రవి, వరుణ్, భిక్షం, జానయ్య, నర్సింహ, బన్ని తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో నాణ్యత పాటించాలి

కనగల్: ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలని అడిషనల్ డీఆర్‌డీఓ నవీన్‌కుమార్ అన్నారు. ఉపాధి హామీ పనులపై బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా జీపీల కార్యదర్శులు మస్టర్లపై సంతకాలు చేసి ఉపాధి పనులను పర్యవేక్షించాలని సూచించారు. కాగా ఉపాధి పనుల్లో జరిగిన పొరపాట్లకు సంబంధించి పలువురు ఎఫ్‌ఏలకు, టీఏలకు నోటీసులు జారీ చేశారు. కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ గౌరీ, విజిలెన్స్ అధికారి వేణుగోపాలరావు, ఎంపీడీఓ టి జయరాం, ఎంపీఓ కే.సుమలత, ఏపీఓ సుధాకర్, ఇన్‌చార్జ్ ఈసీ మహేశ్వరం రమేష్‌లు పాల్గొన్నారు.



ఓపెన్‌ఫోరం వేదికపై అడిషనల్ డీఆర్‌డీఓ నవీన్‌కుమార్, అధికారులు

ప్రాథమిక విద్యే జీవితానికి పునాది

నార్కట్‌పల్లి : ప్రాథమిక పాఠశాల విద్యనే విద్యార్థులకు పునాది అని డీఈఓ భిక్షపతి అన్నారు. నార్కట్‌పల్లిలో ఇటీవల నిర్వహించిన వివిధ కాంపిటేషన్లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బుధవారం ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ నర్సింహ, ఇంపాక్ట్ మోటివేషన్ స్పీకర్ చెన్నయ్య, నార్కట్‌పల్లి హెచ్‌ఎం రాములు తదితరులున్నారు.

మల్లు స్వరాజ్యంకు ఘన నివాళి

నల్లగొండ టౌన్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం జీవితం అందరికీ ఆదర్శనీయమని వన్ టౌన్ సీఐ ఏ.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలోని ఓ ఆస్పత్రిలో మల్లు స్వరాజ్యం వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మల్లు స్వరాజ్యం మనవడు డాక్టర్ మల్లు అరుణ్‌రెడ్డి పేద మహిళలకు ఉచితంగా మోకాలు చిప్ప మార్పిడి ఆపరేషన్ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా స్వరాజ్యం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్వరాజ్యం మనవడు, ఆర్థోపెడిక్ డాక్టర్ మల్లు అరుణ్‌రెడ్డి, రాంమనోహర్, నర్సిరెడ్డి, వన్ టౌన్ ఎస్‌ఐ శంకర్, డాక్టర్ చైతన్య, సంపద, సత్యనారాయణ పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, పినర్సిరెడ్డి, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, సలీం, మల్లం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : సీపీఎం, ఐద్వా ఆధ్వర్యంలో నకిరేకల్‌లో మల్లు స్వరాజ్యం వర్ధంతిని బుధవారం వేర్వేరుగా జరుపుకున్నారు. కార్యక్రమంలో నకిరేకల్ మండల సీపీఎం పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, వంటెపాక వెంకటేశ్వర్లు, ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు బహురోజు ఇందిర, చెన్నబోయిన నాగమణి, నాయకులు సాకుంట్ల నర్సింహ, వంటెపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్, బుచ్చిరాములు, పన్నాల శశికళ, మహేశ్వరి, నాగమణి, నందిని, ప్రియాంక పాల్గొన్నారు.



నల్లగొండ టౌన్ : మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీఐ రాజశేఖర్‌రెడ్డి

చిట్యాల: మల్లు స్వరాజ్యం వర్ధంతిని చిట్యాలలో బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరాజ్యం చిత్రపటానికి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం మున్సిపాలిటీ అధ్యక్షుడు బొబ్బలి సుధాకర్ రెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, అర్రూరి శ్రీను, ఐతరాజు నర్సింహ పాల్గొన్నారు.

కేతేపల్లి: మల్లు స్వరాజ్యం వర్ధంతిని కేతేపల్లిలో సీపీఎం నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు, మండల కార్యదర్శి లూర్దుమారయ్య, లింగయ్య, నాగయ్య, వెంకన్న, పాల్గొన్నారు.

నాంపల్లి : మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో మల్లు స్వరాజ్యం వర్ధంతిని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, కొమ్ము లక్ష్మయ్య, నాంపల్లి రమణ, పగిళ్ల యాదయ్య, పెరుమాండ్ల కృష్ణ, రవితేజ, కల్పన, పూజ, పుష్ప ఉన్నారు.



నకిరేకల్ : నివాళులర్పిస్తున్న నాయకులు

గట్టుప్పల్ : మల్లు స్వరాజ్యం వర్ధంతిని బుధవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వరాజ్యం చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కర్నాటి సుధాకర్, బుచ్చిరెడ్డి, కర్నాటి వెంకటేశం, నర్సింహ, భిక్షం, చెన్నయ్య, సాయిలు, గాలయ్య, అబ్బయ్య, రాములు, యాదయ్యలు పాల్గొన్నారు.

మర్రిగూడ : మల్లు స్వరాజ్యం వర్ధంతిని మర్రిగూడలో సీపీఎం నాయకులు నిర్వహించారు. స్వరాజ్యం చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నీలకంఠం రాములు, దామెర లక్ష్మీ, సల్వోజు రామలింగాచారి, ఏరుకొండ రాఘవేంద్ర, లింగస్వామి, వెంకటయ్య, బక్కయ్య, రాములు, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడితే కఠిన చర్యలు

కట్టంగూర్ : తప్పుడు ధ్రువపత్రాలు, నకిలీ సర్టిఫికెట్లతో అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ ఆర్డీఓ యారాల అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చెర్వుఅన్నారం రెవెన్యూ పరిధిలో గల 6.18 ఎకరాల భూమి అక్రమ రిజిస్ట్రేషన్‌పై తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విచారణ నిర్వహించి మాట్లాడారు. మండలంలోని తేలువారిగూడెం గ్రామానికి చెందిన వంగూరు చంద్రయ్య పేరు మీద చెర్వుఅన్నారం గ్రామ రెవెన్యూ పరిధిలోని 6.18 ఎకరాల భూమి ఉంది. కాగా చంద్రయ్య 2016లో అనారోగ్యంతో మృతిచెందాడు. చంద్రయ్య వారసులము మేమే అంటూ అదే గ్రామానికి చెందిన వంగూరి సైదులు తండ్రి రాములు, వంగూరి సైదులు తండ్రి సోములు అనే వ్యక్తులు సెప్టెంబర్ 30, 2022న అక్రమ రిజిస్ట్రేషన్‌కు పాల్పడ్డారని తెలిపారు. ఇదే విషయాన్ని కలెక్టర్‌కు నివేదిక సమర్పించి రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని ఆర్డీఓ పేర్కొన్నారు. ఆయన వెంట తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, డీటీ సుకన్య, బాధితులు వంగూరి రాంమూర్తి, రవి ఉన్నారు.



కట్టంగూర్ : విచారణ చేస్తున్న ఆర్డీఓ అశోక్‌రెడ్డి

ఓటరు జాబితా సవరణకు సహకరించాలి

నల్లగొండ: ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం తన కార్యాలయంలో నల్లగొండ నియోజకవర్గ రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

నష్ట పరిహారం చెల్లించాలి

చిట్యాల: నీరు లేక వరి పంటలు ఎండిపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.30వేల పరిహారం చెల్లించాలని బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెంలో ఎండిన వరి పంటలను బుధవారం ఆయన బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. గ్రామంలోని రైతులు మల్లెబోయిన సత్తయ్య, కొమిరెల్లి మల్లారెడ్డి, మహాలింగారెడ్డిలతో మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ మాస శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, బీజేపీ నాయకులు మండల వెంకన్న, అనిల్‌కుమార్, వెంకన్నగౌడ్, చంద్రారెడ్డి, నాగరాజు, మురళీకృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యార్థుల ప్రతిభ

తిప్పర్తి : గణితం, సైన్స్ ఒలింపిడ్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిన తిప్పర్తి గౌతమ్ స్కూల్ విద్యార్థులు ఆరుగురిని బుధవారం ఆ పాఠశాలలో సన్మానించారు. విద్యార్థులు సాహితి, వైష్ణవి, సింధు, అక్షిత, రామ్‌చరణ్, భవ్య మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అజాజ్, ఉపాధ్యాయులు కవిత, భిక్షమాచారి, ఫయాజ్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు

నల్లగొండ : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నల్లగొండ టూ టౌన్ ఎస్‌ఐ సైదులు హెచ్చరించారు. పానగల్ బైపాస్ రోడ్డు సమీపంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

కూలీల సంఖ్య పెంచాలి

గట్టుప్పల్ : ప్రతి గ్రామంలో ఉపాధి పనులకు కూలీల సంఖ్య పెంచాలని చండూరు ఎంపీడీఓ యాదగిరి అన్నారు. బుధవారం కార్యదర్శులు, ఫీల్డ్ అసిసెంట్లు, ఉపాధి సిబ్బందితో చండూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపీఓ మాధవరెడ్డి, నర్సింహ, ఏపీఓ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదం

మర్రిగూడ : మండల పరిధిలోని సరంపేట, రాంరెడ్డిపల్లి గ్రామాల మధ్య గల వీర్లగుట్ట సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు సాయంత్రం సమయంలో నిప్పు వేయడంతో గుట్టపై మంటలు రాత్రి వరకు ఎగిసిపడ్డాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.

కదపర్తిలో..

నకిరేకల్ : విద్యుత్ తీగలు ఫేస్ టూ ఫేస్ అయి మండలంలోని కదపర్తి గ్రామంలో వ్యవసాయ బావుల వద్ద బుధవారం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో రైతు యాతాకుల కొండయ్యకు చెందిన స్టార్టర్లు, కొన్ని నిమ్మ చెట్లకు మంటలు అంటుకుని కాలిపోయాయి. సుమారు రూ.2లక్షల నష్టం వాటిల్లిందని రైతు కొండయ్య తెలిపారు.

స్థలం కేటాయించాలని వినతి

నల్లగొండ టౌన్: క్రైస్తవుల శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని కోరుతు బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి యునైటెడ్ క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు టీఎస్ క్రిస్టఫర్, రేఖల భద్రాద్రి, పసల శౌరయ్య, టీఎస్ విలియమ్స్, టి. ఎలీషా, ఎం.సంజీవయ్య, కే. మోజస్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి సత్కారం

నల్లగొండ టౌన్: కోదాడలో పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి క్రీడా సాహిత్య, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. సాంస్కృతిక విభాగంలో ఏకపాత్ర పోటీల్లో జిల్లాకు చెందిన గజవెల్లి సత్యం రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పెన్షనర్స్ భవన్‌లో గజవెల్లి సత్యంను బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు జి.వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి జెల్లా శ్రీశైలం, మండల శాఖ కార్యదర్శి యాద వాసుదేవ్, ఎస్.ఆంజనేయులు,

శంకర్‌నాయక్‌కు..

నకిరేకల్ : ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్‌ను బుధవారం కాంగ్రెస్ నేత దైద రవీందర్ కలిసి పూలమాల, శాలువాతో సత్కరించారు. ఆయన వెంట నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, ముత్తయ్య, కృష్ణ, యూసఫ్, చనగోని నాగరాజు, హరీష్, వంటెపాక నక్షత్, పందిరి సతీష్, రాజశేఖర్, వెంకన్న, రవి, గణేశ్ ఉన్నారు.

విద్యార్థికి..

నార్కట్‌పల్లి : మిషన్ పరివర్తనలో భాగంగా నార్కట్‌పల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయిలో కబడ్డీ పోటీల్లో స్థానిక ఎస్‌పీఆర్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన ఖలీల్‌ను నార్కట్‌పల్లి ఎస్‌ఐ క్రాంతికుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ కోన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సత్కరించారు.

సఫాయి కార్మికులకు..

నల్లగొండ: ఎఫ్‌సీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత పక్షోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం సఫాయి కార్మికులను ఎఫ్‌సీఐ నల్లగొండ డివిజనల్ మేనేజర్ సుధీర్‌కుమార్ సన్మానించారు. అనంతరం సంస్థ ఏజీఎం రాఘవేంద్ర సింగ్‌తో కలిసి వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేఎన్ఆె. ప్రసాద్, బిల్లా శ్రీనివాసరావు, కృష్ణవేణి, ఆదిమళ్ల శంకర్, సుమలత, సుమిత్, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

నల్లగొండ టూటౌన్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించకుండా విస్మరించిందని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్ అన్నారు. బుధవారం ఎన్జీ కాలేజీలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

తిప్పర్తి: గ్రీన్ ఫీల్డ్ విజిట్ కార్యక్రమంలో భాగంగా తిప్పర్తి మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం నాగార్జున సాగర్ పర్యటనకు బయలుదేరారు. పర్యటనకు వెళ్తున్న బస్సును ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ నర్సింహనాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వైజ్ఞానిక అంశాలను వివరించడానికి నాగార్జున సాగర్ పర్యటనకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

పనుల పరిశీలన

చిట్యాల: పెద్దకాపర్తి శివారులో జాతీయ రహదారిపై చేపడుతున్న రోడ్డు డైవర్షన్ పనులను నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి బుధవారం పరిశీలించారు. మరమ్మతులను వేగవంతంగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, చిట్యాల ఎస్‌ఐ ధర్మా ఉన్నారు.